మూవీ ఆర్టిస్ట్ సభ్యుల కోసం హెల్త్ క్యాంపు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ హార్ట్ డే సందర్భం గా జూబ్లీహిల్స్ జీబీకే హెల్త్ క్లబ్‌లో మా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యుల కోసం ఆది వారం ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. శిబిరంలో హృద్రోగ సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు మాట్లాడుతూ సినీ రంగంలో పని చేసేవారంతా ఓ రకమైన ఒత్తిడికి లోనవ్వడం వల్ల తరచూ అనారోగ్యం బారిన పడుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మా ఉపాధ్యక్షుడు మాదాల రవి, సినీ నటుడు బాలాజీ, జీబీకే హెల్త్ క్లబ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ జి శాస్త్రి పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచువిష్ణు, నటుడు బాలాజీ, జీబీకే హెల్త్ క్లబ్ మెడికల్ డైరెక్టర్ శాస్త్రి



రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అభివాదం చేస్తున్న రామచంద్రనాయక్, మోహన్‌సింగ్

బంజారాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

● ఎస్టీలకు కమిషన్ ఏర్పాటు చేయాలి: బంజారా సేవా సంఘం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యల సాధన కోసం అన్ని గిరిజన సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆలిండియా బంజారా సేవా సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఆదివారం ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని గిరిజన విద్యుత్ భవన్‌లో ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. రాష్ట్రంలో ప్రస్తుత పరిణామాలు, బంజారాలకు ఇచ్చిన హామీలు, సమస్యలపై విస్తృతంగా చర్చించిన సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ 40 లక్షల మంది జనాభా ఉన్న బంజారాలకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. గోర్‌బోలీ భాషను అధికార భాషగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం అసోసియేట్ అధ్యక్షుడు మోహన్‌సింగ్ నాయక్, సీనియర్ కార్యవర్గ సభ్యులు పాండురంగ నాయక్, శ్యాం నాయక్, కిషన్ నాయక్, రాంబాబు నాయక్‌లతో పాటు కిషన్‌సింగ్ రాథోడ్, తారాచంద్, అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాలు పోస్టర్ విడుదల చేస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

అక్టోబర్ 2 నుంచి బతుకమ్మ సంబరాలు

సనత్‌నగర్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ జెక్ కాలనీలో అక్టోబర్ 2 నుంచి 10వ తేదీ వరకు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తామని జెక్ కాలనీ బతుకమ్మ ఉత్సవ కమి టీ ప్రతినిధులు అన్నారు. ఆదివారం జెక్ కాలనీలో విలేకరుల సమావేశంలో కమి టీ అధ్యక్షులు చింతరెడ్డి ప్రభాకర్ కలిసి ప్రచార కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ మాట్లాడుతూ జెక్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం తో రోజుకో వీధిలో వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అందమైన బతుకమ్మలను పేర్చిన మహిళలకు న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన తొలి ఐదుగురు విజేతలకు పట్టుచీరలు, పాల్గొన్న వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తామన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కేఎస్ రామారావు

ఎఫ్ఎన్‌సీసీ అధ్యక్షుడిగా రామారావు విజయం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్ఎన్‌సీసీ) అధ్యక్షుడిగా నిర్మాత కేఎస్ రామారావు మరో విజయం సాధించారు. అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, పర్మినెంట్ కమిటీ సభ్యుల ఎన్నిక కోసం పది రోజుల క్రితం నోటిఫికేషన్ విడుదల అయింది. కాగా ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ లేకపోవడంతో తుమ్మల రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా మిగతా పోస్టులకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. 795 ఓట్ల మెజారిటీతో కేఎస్ రామారావు విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా ఎ ఎస్ రాజు, కోశాధికారిగా జూజుల శైలజ, పర్మినెంట్ కమిటీ సభ్యులుగా కోగంటి భవాని, వీబీజె కృష్ణంరాజు, మోహన్ వడ్లపట్ల, ఏడిద సతీష్, సీహెచ్ వరప్రసాదరావులు ఎన్నికయ్యారు.

కేసులను ఎత్తివేసి న్యాయం చేయండి

● సీఎంకు బాధితుడి వినతి

పంజాగుట్ట, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): 'ఓ సినిమాలో అవ్వ తెచ్చి డబ్బులు పెట్టుబడిగా పెట్టాను నన్ను మోసం చేశారు. ఆ కేసును వాదిస్తున్న ఓ మహిళా న్యాయవాది కూడా నన్ను మోసం చేసేడమే కాకుండా తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోంది' అని నాగాలాండ్ చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బాధితుడు కెవిన్ ఇషన్ ఎడ్వర్డ్ వాపోయారు. తనకు న్యాయం చేయాలని, తనపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తన గోడును వెళ్లబోసుకున్నారు. తాను సిటీవేటిలో బీటెక్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఒక ప్రముఖ సంస్థలో పనిచేస్తున్నానని తెలిపారు. సినీ దర్శకుడు కళ్యాణ్‌ల ఓ నిర్మాత సహకారంతో తమిళ్ చిత్రం తెలుగులో నిర్మిస్తున్నారని తెలిపారు. నిడులు లేకపోవడంతో చిత్ర నిర్మాణం నిలిపోయిందని, తన స్నేహితుడు డబ్బులు అడగ్గా రూ.30 లక్షల వరకు ఇచ్చానని, వారు తాను కూడా ఒక సహ నిర్మాత అని చెప్పకుండా ఆ సినిమాను వేరే వారికి అమ్మేశారని వాపోయారు. తన కేసు వాదించడానికి రెండు లక్షలకు ఫీజు అవుతుందని చెప్పగా కొంత డబ్బు కూడా ఇచ్చానని తెలిపారు. ఒక మహిళా న్యాయవాదిని కేసు వాదించేందుకు పెట్టుకున్నానన్నారు. తాను ఆమెను వేధిస్తున్నానని షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఎలాంటి ఆధారం లేకుండా పోలీసులు తన ఇంటికి వచ్చి సెల్ ఫోన్, ల్యాప్ టాప్,ఇతర వస్తువులు తీసుకుని పోయారని ఆరోపించారు. దేవుడు తప్పుడు కేసును ఆ మహిళా న్యాయవాదిని విచారించి, తనకు న్యాయం చేయాలని, తన మొబైల్ ఫోన్స్, ల్యాప్ టాప్ తిరిగి ఇవ్వాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇషన్ ఎడ్వర్డ్



మహాకవి బోయి భీమన్న కుమార్తె, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దివంగత నేత బొజ్జా తారకం సతీమణి డాక్టర్ బి.విజయభారతి భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, మహిళా సంఘాల నాయకులు వి.సంధ్య, జి.ఝాన్సీ
- పంజాగుట్ట, ఆంధ్రజ్యోతి

డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పించండి

● స్థలాలు తీసుకున్నారు.. ఇళ్లు ఇవ్వడం మరిచారు
● తొమ్మిదేళ్లుగా తిరుగుతున్నా పట్టించుకోని అధికారులు
● కమలానగర్ వాసుల ఆవేదన



కమలానగర్‌లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న లబ్ధిదారులు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): తొమ్మిదేళ్ల క్రితం తమ స్థలాలు తీసుకుని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఏళ్లకు ఏళ్లు తిప్పుకుంటున్నారని వెంగళరావు నగర్ డివిజన్ కమలానగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కమలానగర్ వాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కమలానగర్‌లో ఉన్న పట్టాదారులకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పిన నేతలు, అధికారులు మమ్మల్నందర్నీ ఖాళీ చేయించారని, తొమ్మిదేళ్ల నుంచి బయట అద్దెలకు ఉంటున్నామన్నారు. ఐతే ఇళ్లు పూర్తయిన తరువాత 102 మందికి కేటాయించి మిగిలిన 56 మందికి ఇవ్వలేదన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు వినతిపత్రాలు అందించామన్నారు. ప్రస్తుతం హైడ్రా బాధితులకు ఇళ్లు ఇస్తామంటూ అధికారులు ఇక్కడకు రావడం సరికాదన్నారు. ఇక్కడి నివాసితులు అర్హులకు కేటాయించి మిగిలిన తరువాత మిగిలిన ఇళ్లు ఎవరికి కేటాయించినా తమకు బాధ లేదన్నారు. కార్యక్రమంలో కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ హైదర్, విజయ్, పరందామయ్య, ఆర్.బుచ్చయ్య, సయ్యద్ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.



భారీ అంబేడ్కర్ విగ్రహం వద్ద చలో గాంధీభవన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న 317 జీవో బాధిత ఉపాధ్యాయులు

గంజాయి అమ్ముతున్న ముగ్గురి అరెస్టు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న ముగ్గురిని, వినియోగిస్తున్న ఐదుగురిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. సింగాడికుంటలో జోరుగా గంజాయి వాడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ రమేష్ తన సిబ్బందితో దాడిచేయగా ఓ నిర్మాణుష్య ప్రదేశంలో కొందరు యువకులను గుర్తించి, వారిని తనిఖీ చేయగా బిహార్‌కు చెందిన నితీష్ కుమార్, కన్యయ్‌కుమార్, అనిల్‌కు గంజాయి అమ్ముతున్నట్లు తేలింది. జువెలరీ పని చేసే వీరు అధిక ఆదాయం కోసం బిహార్ నుంచి రాజు షా అనే వ్యక్తి వద్ద గంజాయి కొని వాటిని చిన్న ప్యాకెట్లుగా మార్చి అమ్మకాలు చేస్తున్నట్లు నిర్ధారణ అయింది. నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి గంజాయి కొని వినియోగిస్తున్న పంకజ్‌కుమార్, రాకేష్‌కుమార్, అలీక్ పాశ్వాన్, దీపక్ కుమార్, కరణ్‌కుమార్‌లను కూడా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

సమస్యల సాధనకోసం 2న చలో గాంధీ భవన్

● జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ హెచ్చరిక

ఖైరతాబాద్, సెప్టెంబర్29(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు జీవో 317 బాధితులకు న్యాయం చేయకపోతే అక్టోబరు 2వ తేదీన గాంధీభవన్‌ను ముట్టడిస్తామని జీవో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం హెచ్చరించింది. ఈ మేరకు ఆదివారం ఎన్టీఆర్ మార్గంలోని 125 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహం వద్ద చలో గాంధీభవన్ పోస్టర్‌ను జేఏసీ అధ్యక్షుడు విజయకుమార్, కన్వీనర్ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదివారంలోకి వచ్చిన 48 గంటల్లో 317 జీవో సమస్యలను పరిష్కరించేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గత అక్టోబర్ 2వ తేదీ గాంధీభవన్‌లో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇందులో సంఘం టెక్నికల్ వింగ్ అధ్యక్షుడు సందీప్, జేఏసీ ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి, వినోద్, హరి, ప్రవీణ్, భారతి, లత, శ్రీలత, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఖరీదైన మద్యం ముసుగులో కల్తీ మద్యం విక్రయం

● కేటుగాళ్ల ఆటకట్టించిన ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ బృందం
● ఇద్దరిపై కేసు, ఒకరి అరెస్ట్
● రూ. 40వేల నకిలీ మద్యం, 42 ఖాళీ బాటిళ్లు స్వాధీనం



నకిలీ మద్యం, ఖాళీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్ పోలీసులు, చిత్రంలో అరెస్టయిన నిందితుడు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): ఖరీదైన మద్యం పేరుతో నకిలీ మద్యాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ముఠా గుట్టును ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ (స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్) టీమ్ పోలీసులు రట్టు చేశారు. ఇద్దరు నిందితులపై కేసులు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ. 40వేల విలువైన ఆరు బాటిళ్ల నకిలీ మద్యం, 42 ఖాళీ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన సత్యనారాయణరెడ్డి బతుకుదెరువుకోసం కొన్నాళ్ల క్రితం నగరానికి వచ్చి బంజారాహిల్స్ ఇందిరానగర్ కాలనీలో ఉంటూ ఈవెంట్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే ఖరీదైన మద్యాన్ని కల్తీ చేసి, విదేశీ మద్యంగా నమ్మించి సొమ్ము చేసుకోవాలని పథకం వేశాడు. తనతో పాటు.. ఈవెంట్లలో పనిచేస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన మతీన దాస్‌తో కల్తీ మద్యం తయారీకి ప్లాన్ చేశాడు. రూ. 500-600లకు దొరికే మద్యాన్ని ఖరీదైన ఇంపోర్టెడ్ మద్యం బాటిళ్లలో నింపి, విదేశీ మద్యంగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుని ఇంటిపై దాడి చేసి కల్తీమద్యం గుట్టును రట్టు చేశారు. రూ.40వేల విలువైన చివాస్ రీగల్ బ్రాండు పేరుతో ఉన్న ఆరు బాటిళ్ల మద్యాన్ని, మరో 42 ఖాళీ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు సత్యనారాయణరెడ్డి పరారీలో ఉండగా.. కల్తీ మద్యాన్ని తయారు చేస్తున్న మతీనాదాస్‌ను అరెస్టు చేశారు.

సిజేరియన్లను తగ్గించి తల్లిపాలను ప్రోత్సహించాలి

● రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్





సదస్సుకు విచ్చేసిన వైద్య సిబ్బంది, అమీర్‌పేట మేరీగోల్డ్ హోటల్ సదస్సులో పాల్గొన్న నిర్వాహకులు, వివిధ దేశాల ప్రతినిధులు

అమీర్‌పేట, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): బిడ్డకు తల్లిపాలివ్వడాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సిజేరియన్లు తగ్గించాలని ప్రభుత్వం సిజేరియన్ ప్రసవాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, నేషనల్ హెల్త్ మిషన్ ఎండీ ఆర్‌వీ. కర్ణన్ ఆందోళన వ్యక్తం చేశారు. సిజేరియన్ల(సి-సెక్షన్)ను తగ్గించడం ద్వారా తల్లిపాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఇందుకు నర్సులు, ఇతర సిబ్బంది శిక్షణనిచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. 4వ సౌత్ ఏషియా లాంచీకన్ అధ్వర్యంలో అమీర్‌పేటలోని మేరిగోల్డ్ హోటల్‌లో ఆదివారం తల్లిపాల బ్యాంకింగ్ వ్యవస్థపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌వీ. కర్ణన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన నర్స్ ప్రాక్టీషనర్ మిడ్‌వైఫరీ కార్యక్రమం ద్వారా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం, శిశువులకు తల్లిపాలు పట్టేలా అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తల్లిపాల నిధులు (మిల్క్ బ్యాంక్) ఏర్పాటు చేయడంలో సుహేనా హెల్త్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం భాగస్వామిగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల యూనిసెఫ్ ఫీల్డ్ ఆఫీసర్ డాక్టర్ జెలాలెం బిర్రాను, సుహేనా హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడారు. అంతకుముందు డాక్టర్ సుదర్శనరెడ్డి పటోళ్ల స్మారకోపన్యాసాన్ని డాక్టర్ కె.పి. కుశ్వాహా ఇచ్చారు. డాక్టర్ సుష్మా మల్లిక్‌కు ధాత్రి జీవన సాఫల్య పురస్కారం అందజేసి సత్కరించారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు శ్రీలంక, నేపాల్, తూర్పు తైమూర్, ఫిలిప్పీన్స్ తదితర దేశాల నుంచి వచ్చిన వందమంది ప్రతినిధులు హాజరయ్యారు.

గుండుతో వచ్చి బైకులు కొట్టేస్తాడు!



నిందితుడిని అదుపులోకి తీసుకున్న చిలకలగూడ పోలీసులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పార్క్ చేసిన బైకులను చోరీ చేస్తున్న దొంగతో పాటు ఇద్దరు రిసీవర్లను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.10 లక్షల విలువైన 18 బైకులను స్వాధీనం చేసుకున్నారు. బైక్ చోరీ వెళ్లే ముందు గుండు గీయించుకుని చోరీ చేయడం ప్రధాన నిందితుడి ప్రత్యేకత అని పోలీసులు తెలిపారు. ఆదివారం చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ జైపాల్‌రెడ్డి దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కామారెడ్డికి చెందిన కె.శ్రీనివాస్ ఖాళీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2019 లో పెళ్లి చేసుకున్న మొదటి భార్య విడిపోయింది. మరో వివాహం చేసుకోగా ఆమె మరణించింది. దీంతో వద్దిర లక్ష్మిని రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా శ్రీనివాస్ సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని పార్క్ చేసి ఉన్న బైకులను చోరీ చేయడం మొదలు పెట్టాడు. చోరీ చేసిన బైకులను తెలిసిన వారికి తక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. రెండు రోజుల క్రితం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో పార్క్ చేసి ఉన్న బైకులు మాయం కావడంపై చిలకలగూడ పోలీసులకు వరుస ఫిర్యాదులు వచ్చాయి. దీంతో చిలకలగూడ సీఐ అనుదీప్, క్రైమ్ ఎస్సై ఇతర బృందం సీసీ కెమెరాలను పరిశీలించి చోరీకి పాల్పడుతున్నది గుండుతో వచ్చిన ఓ వ్యక్తి అని గుర్తించారు. ఈ నెల 20న మరోసారి గాంధీ ఆస్పత్రిలో వెళ్లినప్పుడు పోలీసులు గుండు వ్యక్తిని పట్టుకున్నారు. ఆ వ్యక్తి శ్రీనివాస్ అని నిర్ధారించి అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా నాంపల్లి లోని నిలోఫర్ ఆస్పత్రి వద్ద 4 బైకులు, ఉస్మానియా ఆస్పత్రి వద్ద ఒకటి, ఉస్మానియా ఆస్పత్రి వద్ద 2, మెడికల్ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఒకటి, మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద ఒకటి, సికింద్రాబాద్ మెట్టుగూడ మెట్రో స్టేషన్ వద్ద ఒకటి, బాలానగర్ మెట్రో స్టేషన్ వద్ద ఒకటి.. ఇలా ఆయా ప్రాంతాల్లో బైకులను చోరీ చేసినట్లు తేలింది. పోలీసులు తనను గుర్తించకుండా ఉండేందుకు గాంధీ ఆస్పత్రికి బైక్ చోరీకి వెళ్లిన ప్రతిసారి గుండు గీయించుకుని వెళ్లినట్లు విచారణలో నిందితుడు వెల్లడించాడు. శ్రీనివాస్ ఇచ్చిన సమాచారంతో ఇతడి వద్ద బైకులు కొనుగోలు చేసిన ఇద్దరిని కూడా పోలీసులు అరెస్టు చేశారు.

రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీల లెక్క తేల్చాలి

● 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
● రిజర్వేషన్ల సాధనకై తమిళనాడు తరహాలో బీసీ ఉద్యమం



సమావేశంలో పాల్గొన్న తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు సీహెచ్.ఉపేంద్ర,సంగెం సూర్యారావు,బంగారు నర్సింహా సాగర్,ఒర్సు కృష్ణయ్య,తదితరులు

పంజాగుట్ట, సెప్టెంబర్29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జోడేఘాట్, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి ఇచ్చిన మాటను నిలుపుకోవాలని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు సీహెచ్ ఉపేందర్ అన్నారు. బీసీ సమాజ్ టైమ్స్ ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జాతీయ ఎంబీసీ.ఎ.ఎన్.టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బంగారు నర్సింహా సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. బీజేపీ పార్టీ సమగ్ర కులగణనకు అనుకూలంగా, వ్యతిరేకమా స్పష్టం చేయాలని సీహెచ్. ఉపేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. రిజర్వేషన్ల కోసం తమిళనాడు తరహాలో ఏ విధంగా బీసీ ఉద్యమం జరిగిందో అదే ఉద్యమస్ఫూర్తితో తెలంగాణలో కూడా అదే స్థాయిలో బీసీ ఉద్యమం చేసేస్తే,వ బీసీలకు రాజ్యాధికారం రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికల అత్యధిక స్థానాల్లో బీసీలు గెలిపొందాలన్నారు. జెండా ఐలు మోసే కాలం అయిపోయిందని, బీసీ జెండా పట్టే సమయం ముందుందని, చిన్న రాష్ట్రాలు,చిన్న కులాలు అనే అభివృద్ధి మంత్రంతో ముందుకెళ్లాలని సూచిస్తూ కుల వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి బీసీలందరూ ఒక్కటిగా నిలవాలని సమాజం ముందుండాలన్నారు. ఆర్‌ఎస్‌పీ ఆదినేత మోహన్ భాగవత్ అనుకూలంగా కులగణన జరగాల్సిందే అన్నారు.బంగారు నర్సింహా సాగర్ మాట్లాడుతూ బీసీలలో అందరం ఒకరి కులం ఒకరు గౌరవించుకుని ముందుకు వెళ్లాలని, బీసీల కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజా సమస్యలపట్ల పోరాటం చేసి, స్థానిక సంస్థ ఎన్నికల్లో అధిక స్థానాల్లో కూడా బీసీ అభ్యర్థులు పోటీలో ఉండి గెలిపొందాలన్నారు.బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ చిన్న చిన్న సమావేశాలు పెడుతూ బీసీలను చైతన్య పరుస్తూ ముందుకు వెళ్లాలని, బీసీలు కులాలను సమాజానికి పరిచయం చేయడమే లక్ష్యంగా తాము ముందుకు వెళుతున్నామన్నారు. బీసీ,ఎంబీసీ,డీ.ఎన్.టీలు ఏకతాటిపైకి రావాలని కోరారు. త్వరలో కులాల వారీగా ధూమ్ ధామ్ పెడుతున్నామని,వచ్చే ఎన్నికల్లోనే తెలంగాణకు బీసీ సీఎం కావాలని అన్నారు. ఈ సమ్మేళనంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్,చంద్రశేఖర్, ఒయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఒర్సు కృష్ణయ్య, సత్యనారాయణ రాజు,ఎల్లం అంతయ్య, దేవేందర్,జగన్నాధంప్రవీణ్, బీసీ సమాజ్ ఎంప్లాయిస్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, శివాని, రామలింగం పాల్గొన్నారు.

మంచం పై నుంచి కిందపడి చిన్నారి మృతి

బోరబండ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): మంచం పైనుంచి కిందపడి చిన్నారి మృతి చెందిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఆర్ హిల్స్ ఆశ్రయ నగర్‌కు చెందిన సురేష్ పాప హసీని(3) ఈ నెల 19న ఇంట్లో మంచంపై ఆడుకుంటూ కిందపడడంతో తలకు గాయం అయింది. నిలోఫర్ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటూ ఆదివారం పాప మృతి చెందిందని తండ్రి సురేష్ బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దంపతులను ఢీకొట్టి పరార్

బోరబండ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): వేగంగా ద్విచక్ర వాహనం పై ఎదురుగా (రాంగ్ రూట్‌లో) వస్తూ మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మధురానగర్‌కు చెందిన శివాజీ, ప్రశాంతిలు మోతీనగర్ చౌరస్తా నుంచి కళ్యాణ్ నగర్ వైపు వస్తున్నారు. ఎదురుగా యాక్టివాపై వేగంగా వస్తున్న ఓ వ్యక్తి దంపతులను ఢీకొట్టి పరారయ్యాడు. కింద పడ్డ ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు నిందితుడిని గుర్తించే పనిలో ఉన్నారు.

ఆస్పత్రినుంచి తప్పిపోయిన మతిస్థిమితంలేని వ్యక్తి

బోరబండ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): మతి స్థిమితం లేని వ్యక్తి తప్పిపోయిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మల్లేపల్లి అఫ్జల్‌సాగర్‌కు చెందిన మహమ్మద్ గౌస్ కుమారుడు సలీం బంధువు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చేరిపిస్తుండగానే తప్పిపోయాడు. కేసు నమోదు కావడంతో దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

శ్రీనివాసరాజుకు పదవీ విరమణ సన్మానం



శ్రీనివాసరాజు దంపతులను సన్మానించి జ్ఞాపికలు అందజేస్తున్న అర్చక ఉద్యోగుల జేఏసీ సభ్యులు, కాలనీ ప్రతినిధులు

సనత్‌నగర్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరాజు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం సనత్‌నగర్ దేవస్థానంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అర్చక ఉద్యోగుల జేఏసీ తెలంగాణ అధ్యక్షులు పరాశరం రవీంద్రాచార్యులు మాట్లాడుతూ ఉద్యోగుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా శ్రీనివాసరాజు గుర్తింపు పొందారన్నారు. సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ దేవాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో శ్రీనివాసరాజు చేసిన కృషి ఉందన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చక సిబ్బంది, భక్తులు, సత్సంగ్ ప్రతినిధులు కలిసి శ్రీనివాసరాజు దంపతులను సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టి. ఇంద్రసింగ్ అన్నారు. ఆదివారం విశ్రాంత ఉద్యోగుల (పెన్షనర్ల) రాజీవ్ నగర్, పంజాగుట్ట శాఖల సర్వసభ్య సమావేశం రాజీవ్ నగర్‌లోని కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు అందాల్సిన డీఏ, పీఆర్‌సీ ఫలాలకు సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం పంజాగుట్ట శాఖ అధ్యక్షులుగా సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు ఎంబ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు టి.ఇంద్రసింగ్ శర్మ

లేక్ వ్యూ పార్కులోకి డ్రైనేజీ మురుగు

● పట్టించుకోని జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రతిరోజూ వందలాది మంది వాకింగ్ జాగింగ్ చేసుకునే లేక్ వ్యూ పార్కులోకి మురుగు వ్యర్థాలు వస్తుండడంతో తీవ్ర దుర్గంధం వస్తోంది. ఆహ్లాదం, ఆరోగ్యం కోసం వచ్చే వాకర్లతో పాటు పెద్ద ఎత్తున వచ్చే సందర్శకులు మురుగు నీరు ఇక్కడి కొలనులోకి వస్తుండడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. లేక్ వ్యూ పార్కులో ఉన్న రెండు కొలనులు సందర్శకులను మంచి ఆహ్లాదాన్ని పంచుతాయి. ఇందులో హుస్సేన్‌సాగర్ ఎస్‌టీపీలో శుద్ధి చేయబడిన నీరు మాత్రమే రావాల్సి ఉండగా స్థానిక బస్తీల్లోని వరద వచ్చే ముంపునకు గురికాకుండా ఆ నీరు పార్కులోని కొలనులోకి వచ్చేలా ఏర్పాట్లు చేశారు. దాని గుండా డ్రైనేజ్ మురుగు వస్తోంది. దీంతో సందర్శకులు జలమండలి, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులకు ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు స్పందించక పోవడంతో దీనికి పరిష్కారం లభించడం లేదు. ఇరు శాఖల అధికారులు కల్పించుకొని పార్కు ఆహ్లాదాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.



లేక్ వ్యూ పార్కులోకి వరదనీరు రావాల్సిన పైప్‌లైన్ నుండా వస్తున్న మురుగు



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డి తదితరులు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు తలసానికి ఆహ్వానం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో జరిగే దసరా శరన్నవరాతి ఉత్సవాలకు రావాల్సిందిగా మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పండితులు ఆహ్వానించారు. అనంతరం వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందచేశారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వారికి తలసాని సూచించారు. బీఆర్ఎస్ రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీనగర్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో...

పద్మారావునగర్, సెప్టెంబర్, 29 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో వచ్చేనెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని గాంధీనగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వానించారు. ఆయనను ఆదివారం మారేడ్‌పల్లిలోని నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో అసోసియేషన్ సభ్యులు నర్సింగ రావు, వెంకటేశ్, చందర్‌యాదవ్, సుదర్శన్, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.



ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న శ్రీగణేశ్

అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేశ్ అన్నారు కంటోన్మెంట్ 3వ వార్డులోని లాలాషా దర్గా ఆధ్వర్యంలో కార్ఖానలో నిర్వహించిన ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. దైనందిన కార్యకలాపాల్లో బిజీగా ఉండే ప్రజలు తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదని హితవు పలికారు. పేదలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న మెడికోవర్ ఆస్పత్రి యాజమాన్యాన్ని శ్రీగణేశ్ అభినందించారు. అష్రఫ్, జమీల్, మీర్జా, జావెద్, మజ్హర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌బీహెచ్ కాలనీ పార్క్‌లో స్వచ్ఛత సేవ

తిరుమలగిరి సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు వారం రోజులపాటు చేపట్టిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా బోర్డు అధికారులు ఆదివారం తిరుమలగిరి ఎస్‌బీహెచ్ కాలనీలోని పార్క్‌ను కాలనీ వాసులతో కలిసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో బోస్, వైవీ రావు, అరవింద్, విజయ్ కుమార్, కృష్ణకుమార్, అచ్యుతరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చా కార్యవర్గ ప్రతినిధిగా నాగమల్లేశ్వరి



చిలకలగూడ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గంలో ప్రతినిధిగా మెట్టుగూడ డివిజన్‌కు చెందిన నాగమల్లేశ్వరి నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి నియామక పత్రం జారీ చేశారు. నాగమల్లేశ్వరి మాట్లాడుతూ, బీజేపీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తానని అన్నారు.



శ్రీనివాసరాజు దంపతులను సన్మానిస్తున్న అర్చక, ఉద్యోగుల ఐకాస సభ్యులు

శ్రీనివాసరాజుకు ఉద్యోగ విరమణ సన్మానం

సనత్‌నగర్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరాజు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం సనత్‌నగర్ దేవస్థానంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అర్చక ఉద్యోగుల ఐకాస తెలంగాణ అధ్యక్షుడు పరాశరం రవీంద్రాచార్యులు మాట్లాడుతూ, ఉద్యోగుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా శ్రీనివాసరాజు గుర్తింపు పొందారన్నారు. సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి మాట్లాడుతూ, హనుమాన్ దేవాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో శ్రీనివాసరాజు ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చక సిబ్బంది, భక్తులు, సత్సంగ్ ప్రతినిధులు కలిసి శ్రీనివాసరాజు దంపతులను సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు.

గుండుతో వచ్చి బైకులు కొట్టేస్తాడు!

- పార్క్ చేసి ఉన్న వాహనాలే లక్ష్యం
- ప్రభుత్వ ఆస్పత్రులు, మెట్రో స్టేషన్లే ప్రధాన టార్గెట్
- సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి గుర్తింపు
- అతడితో పాటు ఇద్దరు రిసీవర్ల అరెస్ట్
- 18 బైకులు స్వాధీనం



నిందితులను అదుపులోకి తీసుకున్న చిలకలగూడ పోలీసులు



గుండుతో బైక్ చోరీకి వెళ్లిన నిందితుడు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పార్క్ చేసిన బైకులను చోరీ చేస్తున్న దొంగతో పాటు ఇద్దరు రిసీవర్లను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.10 లక్షల విలువైన 18 బైకులను స్వాధీనం చేసుకున్నారు. బైక్‌ల చోరీకి వెళ్లే ముందు గుండు గీయించుకొని వెళ్లడం ప్రధాన నిందితుడి ప్రత్యేకత అని పోలీసులు తెలిపారు. ఆదివారం చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ జైపాల్‌రెడ్డి దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కామారెడ్డికి చెందిన కె.శ్రీనివాస్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2019లో ఎల్లమ్మను వివాహం చేసుకోగా ఆమె మరణించింది. దీంతో వడ్డెర లక్ష్మిని రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా శ్రీనివాస్ సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని పార్క్ చేసి ఉన్న బైకులను చోరీ చేయడం మొదలు పెట్టాడు. చోరీ చేసిన బైకులను తెలిసిన వారికి తక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. రెండు రోజుల క్రితం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో పార్కు చేసి ఉన్న బైకులు మాయం కావడంపై చిలకలగూడ పోలీసులకు వరుస ఫిర్యాదులు వచ్చాయి. దీంతో చిలకలగూడ సీఐ అనుదీప్ పర్యవేక్షణలో డీఐ రమేష్‌గౌడ్‌తో పాటు క్రైమ్ పోలీసులు నిఘా పెట్టారు. కొద్ది రోజుల్లోనే నిందితుడు వరుసగా నాలుగు బైకులను చోరీ చేసి తెలిసిన వ్యక్తులకు విక్రయించాడు. పోలీసులు గాంధీ ఆస్పత్రిలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా గుండుతో ఉన్న ఓ వ్యక్తి ఆస్పత్రిలోని బైక్‌లను చోరీ చేసినట్టు తేలింది. ఫుటేజీలను లోతుగా విశ్లేషించిన అధికారులు నిందితుడు శ్రీనివాస్‌గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా నాంపల్లి లోని నిలోఫర్ ఆస్పత్రి వద్ద 4 బైకులు, ఈఎస్ఐ ఆస్పత్రి వద్ద ఒకటి, ఉస్మానియా ఆస్పత్రి వద్ద 2, మెదక్ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఒకటి, మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద ఒకటి, సికింద్రాబాద్ మెట్టుగూడ మెట్రో స్టేషన్ వద్ద ఒకటి, బాలానగర్ మెట్రో స్టేషన్ వద్ద ఒకటి.. ఇలా అనేక ప్రాంతాల్లో బైకులను చోరీ చేసినట్లు తేలింది. పోలీసులు తనను గుర్తించకుండా ఉండేందుకు గాంధీ ఆస్పత్రికి బైక్‌ల చోరీకి వెళ్లిన ప్రతిసారీ గుండు గీయించుకొని వెళ్లినట్టు విచారణలో నిందితుడు వెల్లడించాడు. శ్రీనివాస్ ఇచ్చిన సమాచారంతో ఇతడి వద్ద బైక్‌లను కొనుగోలు చేసిన ఇద్దరినీ కూడా పోలీసులు అరెస్టు చేశారు. కాగా, తక్కువ ధరకే బైకులు వస్తున్నాయని ఇలాంటి వ్యక్తుల వద్ద కొనుగోలు చేసి ఎవరూ మోసపోవద్దని డీసీపీ బాలస్వామి సూచించారు.

ఆర్మీని అభినందించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు జ్ఞాపికను అందజేస్తున్న జనరల్ ఆఫీసర్ కమాండింగ్, మేజర్ జనరల్ రాకేష్ మనోచా

అల్వాల్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా(టాసా) జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ రాకేష్ మనోచా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడును ఆదివారం కలిశారు. ఇటీవల విజయవాడ, కాకినాడలో ఇండియన్ ఆర్మీ కాలమ్‌లు విజయవంతంగా నిర్వహించిన వరద సహాయక చర్యలపై వారు చర్చించారు. విజయవాడలోని బుడమేరు కాలువ పడిన గండిని పూడ్చడానికి సికింద్రాబాద్ నుంచి భారత సైన్యం ప్రత్యేక విమానంలో వెళ్లి అహర్నిశలు శ్రమించి కాలువకు పడిన గండిని పూడ్చి వేయడాన్ని ఆయన అభినందించారు. సమావేశంలో మేజర్ జనరల్ రాకేష్ మనోచా రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను వెల్లడించారు. మాజీ సైనికులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని రక్షణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్‌తో ఆర్మీ అధికారులు సమావేశమయ్యారు. అనంతరం రాకేష్ మనోచా గుంటూరులోని యూనిట్ రన్ క్యాంటీన్, ఆర్మీ రిక్రూట్రింగ్ కార్యాలయాన్ని సందర్శించారు. మాజీ సైనికులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించారు.



భారీ అంబేద్కర్ విగ్రహం వద్ద చలో గాంధీ భవన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న 317 జీఓ బాధిత ఉపాధ్యాయులు

సమస్యల సాధన కోసం 2న చలో గాంధీభవన్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తమకు న్యాయం చేయకపోతే అక్టోబర్ 2వ తేదీన గాంధీభవన్‌ను ముట్టడిస్తామని జీఓ 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జేఏసీ హెచ్చరించింది. ఈ మేరకు ఆదివారం ఎన్టీఆర్ మార్గంలోని 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం వద్ద చలో గాంధీభవన్ పోస్టర్‌ను జేఏసీ అధ్యక్షుడు విజయ కుమార్, కన్వీనర్ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో 317 జీఓ సమస్యలను పరిష్కరింపజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గత అక్టోబరు 2న గాంధీభవన్‌లో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇందులో సంఘం టెక్నికల్ వింగ్ అధ్యక్షుడు సందీప్, జేఏసీ ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి, వినోద, హరి, ప్రవీణ్, భారతి, లత, శ్రీలత, కవిత తదితరులు పాల్గొన్నారు.

సిజేరియన్లను తగ్గించి తల్లిపాలను ప్రోత్సహించాలి

- రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్



సదస్సులో పాల్గొన్న నిర్వాహకులు, వివిధ దేశాల ప్రతినిధులు

అమీర్‌పేట, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): బిడ్డకు తల్లిపాలివ్వడాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సమస్యల్లో సిజేరియన్ ప్రధానమైనదని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, నేషనల్ హెల్త్ మిషన్ ఎండీ ఆర్‌వీ కర్ణన్ ఆందోళన వ్యక్తం చేశారు. సిజేరియన్ల(సి-సెక్షన్)ను తగ్గించడం ద్వారా తల్లిపాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఇందుకు నర్సులు, ఇతర సిబ్బందికి శిక్షణ ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. 4వ సౌత్ ఏషియా లాంబ్‌కాన్ ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని మేరీగోల్డ్ హోటల్‌లో ఆదివారం తల్లిపాల బ్యాంకింగ్ వ్యవస్థపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం, శిశువులకు తల్లిపాలు పట్టేలా అవగాహన కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన నర్స్ ప్రాక్టీషనర్ మిడ్ వైఫరీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తల్లిపాల నిధులు (మిల్క్ బ్యాంక్) ఏర్పాటు చేయడంలో సుషేనా హెల్త్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం భాగస్వామిగా ఉం టుందని తెలిపారు. కార్యక్రమంలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల యూనిసెఫ్ ఫీల్డ్ అధికారి డాక్టర్ జెలలేం బిర్హాను, సుషేనా హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడారు. అంతకుముందు డాక్టర్ సుదర్శన్‌రెడ్డి పటోళ్ల స్మారకోపన్యాసాన్ని డాక్టర్ కేపీ కుశ్వాహ ఇచ్చారు. డాక్టర్ సుష్మా మల్లిక్‌కు ధాత్రి జీవన సాఫల్య పురస్కారం అందజేసి సన్మానించారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు శ్రీలంక, నేపాల్, తూర్పు తైమార్, ఫిలిప్పీన్స్ తదితర దేశాల నుంచి ఐదు వందల మంది ప్రతినిధులు హాజరయ్యారు.

మంచం పై నుంచి కింద పడి చిన్నారి మృతి

బోరబండ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): మంచం పైనుంచి కిందపడి చిన్నారి మృతి చెందిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్పీఆర్ హిల్స్ ఆశయ్య నగర్‌కు చెందిన సురేష్ పాప హసీని(3) ఈ నెల 19న ఇంట్లో మంచంపై ఆడుకుంటూ కిందపడటంతో తలకు గాయం అయింది. నిలోఫర్ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటూనే ఆదివారం పాప మృతి చెందిందని తండ్రి సురేష్ బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్టు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న ముగ్గురిని, వినియోగిస్తున్న ఐదుగురిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. సింగాడికుంటలో జోరుగా గంజాయి సేవిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. ఎస్‌ఐ రమేష్ తన సిబ్బందితో దాడి చేయగా ఓ నిర్మానుష్య ప్రదేశంలో కొందరు యువకులను గుర్తించి, వారిని తనిఖీ చేయగా బీహార్‌కు చెందిన నితీష్‌కుమార్, కనయ్యకుమార్, అనిల్‌కు గంజాయి అమ్ముతున్నట్టు తేలింది. జువెలరీ పనిచేసే వీరు అధిక ఆదాయం కోసం బిహార్ నుంచి రాజు షా అనే వ్యక్తి వద్ద గంజాయి కొని వాటిని చిన్న ప్యాకెట్లుగా మార్చి అమ్మకాలు చేస్తున్నట్టు నిర్ధారణ అయింది. నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్‌లు 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి గంజాయి కొని వినియోగిస్తున్న ఐదుగురిని కూడా అదుపులోకి తీసుకున్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉ ద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టి. ఇంద్రసింగ్ అన్నారు. ఆదివారం విశ్రాంత ఉద్యోగుల (పెన్షనర్ల) రాజీవ్ నగర్, పంజాగుట్ట శాఖల సర్వసభ్య సమావేశం రాజీవ్ నగర్‌లోని కమ్యూనిటీ హాల్లో జరిగింది.

ఖరీదైన మద్యం ముసుగులో కల్తీ మద్యం విక్రయం

- కేటుగాళ్ల ఆటకట్టించిన ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ బృందం
- ఇద్దరిపై కేసు, ఒకరి అరెస్ట్
- రూ. 40వేల నకిలీ మద్యం, 42 ఖాళీ బాటిళ్లు స్వాధీనం



నకిలీ మద్యం, ఖాళీ బాటిళ్లను, నిందితుడుని చూపిస్తున్న ఎస్‌టీఎఫ్ టీమ్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): ఖరీదైన మద్యం పేరుతో నకిలీ మద్యాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ముఠా గుట్టును ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ (స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్) టీమ్ పోలీసులు రట్టు చేశారు. ఇద్దరు నిందితులపై కేసులు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ. 40వేల విలువైన ఆరు బాటిళ్ల నకిలీ మద్యం, 42 ఖాళీ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన సత్యభారత్‌శైల బతుకుదెరువుకోసం కొన్నాళ్ల క్రితం నగరానికి వచ్చి బంజారాహిల్స్ ఇందిరానగర్ కాలనీలో ఉంటూ ఈవెంట్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే ఖరీదైన మద్యాన్ని కల్తీ చేసి, విదేశీ మద్యంగా నమ్మించి సొమ్ము చేసుకోవాలని పథకం వేశాడు. తనతో పాటు.. ఈవెంట్లలో పనిచేస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన మలీనా దాసుతో కల్తీ మద్యం తయారీకి ప్లాన్ చేశాడు. రూ. 500-600లకు దొరికే మద్యాన్ని ఖరీదైన ఇంపోర్టెడ్ మద్యం బాటిళ్లలో నింపి, విదేశీ మద్యంగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుని ఇంటిపై దాడి చసి కల్తీమద్యం గుట్టును రట్టు చేశారు. రూ.40వేల విలువైన చివాస్ రీగల్ బ్రాండు పేరుతో ఉన్న ఆరు బాటిళ్ల మద్యాన్ని, మరో 42 ఖాళీ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు సత్యభారత్‌శైల పరారీలో ఉండగా.. కల్తీ మద్యాన్ని తయారు చేస్తున్న మలీనాదాసును అరెస్టు చేశారు.



బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మేకల సారంగపాణి తదితరులు

3 లక్షల సభ్యత్వమే లక్ష్యం: మేకల సారంగపాణి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): మహంకాళి సికింద్రాబాద్ జిల్లాలో మూడు లక్షల సభ్యత్వ నమోదును లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు బీజేపీ జిల్లా అధ్యక్షుడు మేకల సారంగపాణి అన్నారు. బీజేపీ శ్రేణులు గడపగడపకూ తిరుగుతూ సభ్యత్వ నమోదు చేస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని అన్నారు. సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని అధిగమించడమే కాకుండా పార్టీని నిర్మాణాత్మక శక్తిగా తీర్చిదిద్దుతున్నట్టు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అక్రమాలు, అరాచక పాలనల పట్ల ప్రజలు విసుగు చెందారని, అందుకే దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ వైపు చూస్తున్నారని సారంగపాణి తెలిపారు. గతంలో నిధులు, నీళ్లు, నియామకాల పేరిట కేసీఆర్ ప్రజలను మోసం చేశారని, అందుకే ఆయనను ప్రజలు ఇంటికి పంపించారని విమర్శించారు. తాజాగా కాంగ్రెస్‌కు ఓటేసి, అధికారం అప్పగిస్తే ప్రజలను రోడ్ల పాల్జేస్తోందని ఆరోపించారు.

సభ్యత్వ నమోదు



బన్సీలాల్‌పేట డివిజన్ పరిధిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన ఆ పార్టీ నాయకులు ఎం.శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, కిషన్,సంజీవర్‌కుమార్ తదితరులు. (బన్సీలాల్‌పేట-ఆంధ్రజ్యోతి)



బస్తీలోని సమస్యలను తెలుసుకుంటున్న బీజేపీ నాయకుడు రవి ప్రసాద్ గౌడ్

ప్రజాసమస్యలపై కార్పొరేటర్ నిర్లక్ష్యం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్ గౌడ్

అడ్డగుట్ట, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల్ని స్థానిక కార్పొరేటర్ పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్ గౌడ్ ఆరో పించారు. బౌద్ధనగర్ డివిజన్ అంబర్‌నగర్ బస్తీలో ఆదివారం ఆయన పాద యాత్ర చేస్తూ బస్తీలోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. బస్తీలోని ఇంటి నంబర్ 11-3-416/58/103 వద్ద నుంచి 8 ఇళ్లలోని బోర్లలో డ్రైనేజీ నీరు సరఫరా అవుతోందని, పైప్‌లైన్లకు సిమెంట్ పూత పూయక పోవడంతో నీరు కలుషితమవుతోందని అన్నారు. డ్రైనేజీ పైప్‌లైన్ మరమ్మతుల కోసం తవ్విన గుంతల్ని ఇప్పటి వరకు పూడ్చకపోవడం దారుణమన్నారు. డ్రైనేజీ గుంతల నుంచి దుర్వాసన వస్తుండటంతో అక్కడి నుంచి నడిచి వెళ్లేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. పాదయాత్రలో బీజేపీ సీనియర్ నాయకులు అశోక్‌నగర్ బస్తీ అధ్యక్షుడు ఓములు, బస్తీవాసులు నర్సింగ్, రాజు, శ్రావణ్ కుమార్, విజయమ్మ, బారతమ్మ, సక్కుబాయి, రాణి, బాలమణి, నాగేంద్రబాబులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పని చేస్తున్నా: రామకృష్ణ



మాట్లాడుతున్న రామకృష్ణ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): తాను ప్రజల కోసమే పని చేస్తున్నానని, వారి సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తున్నానని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ అన్నారు. కంటోన్మెంట్ 5వ వార్డు శాంతిదీప్ కాలనీలో ఆదివారం మీట్ యువర్ మెంబర్ కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. నూతన నాలాలు, మంచినీటి పైప్‌లైన్ల నిర్మాణం, సీసీ రోడ్లు, వీధి దీపాల సమస్యల గురించి వారు మొర పెట్టుకోగా, సత్వరమే వాటిని పరిష్కరిస్తానని రామకృష్ణ హామీ ఇచ్చారు. కంటోన్మెంట్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. మోదీ సర్కారు పాలనలో కంటోన్మెంట్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. 8800002024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి బీజేపీ సభ్యత్వం పొందాలని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీజేపీని మరింత బలోపేతం చేయాలని కోరారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కేఎస్ రామారావు

ఎఫ్‌ఎన్‌సీసీ అధ్యక్షుడిగా రామారావు విజయం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 29(ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్ఎన్‌సీసీ) అధ్యక్షుడిగా నిర్మాత కేఎస్ రామారావు ఘన విజయం సాధించారు. అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, పర్మినెంట్ కమిటీ సభ్యులు ఎన్నిక కోసం పది రోజుల క్రితం నోటిఫికేషన్ విడుదల అయింది. కాగా ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ లేకపోవడంతో తుమ్మల రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా మిగతా పోస్టులకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. 795 ఓట్ల మెజారిటీతో కేఎస్ రామారావు విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా ఎస్ఎన్ రాజు, కోశాధికారిగా జూజుల శైలజ, పర్మినెంట్ కమిటీ సభ్యులుగా కోగంటి భవాని, వీవీజీ కృష్ణంరాజు, మోహన్ వడ్లపాట్ల, ఏడిద సతీష్, సీహెచ్ వరప్రసాదరావు ఎన్నికయ్యారు.

మాజీ మేయర్‌కు మాతృ వియోగం



కమలమ్మ (ఫైల్)

కుషాయిగూడ, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ మాజీమేయర్ బొంతు రామ్మోహన్ ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన తల్లి కమలమ్మ ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఆమె చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవికి అత్త కూడా కావడంతో విషయం తెలిసి చర్లపల్లి రెడ్డి కాలనీలోని ఆయన ఇంటికి పలువురు స్థానికులు, వివిధ పార్టీల నాయకులు తరలివచ్చి పరామర్శించారు. కాగా, కమలమ్మ అంత్యక్రియలు మల్లాపూర్ శ్మశానవాటిక 'మహాప్రస్థానం'లో జరుగుతాయని, సోమవారం ఉదయం 11గంటలకు రెడ్డి కాలనీ నుంచి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని కుటుంబసభ్యులు తెలిపారు.

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రాఘవేందర్‌గౌడ్



ప్రమాణస్వీకారం చేస్తున్న టీపీటీఎఫ్ కార్యవర్గం

మల్కాజిగిరి, సెప్టెంబర్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా రాఘవేందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన ఫెడరేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడిగా వెంకటలక్ష్మి, శ్రీనివాస్, తేజేశ్వర్‌రావు, కార్యదర్శులుగా రమణ, స్వప్న, అలివేలు, సుజాత, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.